06ATP27_06ATP27.qxd 05-03-2025 PM 10:21 Page 1



## కూటమి ప్రభుత్వ అభివృద్ధి చూసే బీజేపీలోకి చేరికలు...!

**మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యక్తిగత కార్యదర్శి హరీష్.**

ధర్మవరం,మార్చి5,ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు హరీష్ బాబు

ధర్మవరం మండలం పోతులనాగేపల్లికి చెందిన బీసీ నాయకుడు తలారి లక్ష్మీనారాయణ, తన అనుచరులతో కలిసి బుధవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ వ్యక్తిగత కార్యదర్శి హరీశ్ బాబు కండువా కప్పి, తలారి లక్ష్మీనారాయణను,ఆయన అనుచర వర్గాన్ని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హరీశ్ బాబు మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలు, ఆయన ముందుచూపు ఆలోచనలు మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి అభివృద్ధి కార్యక్రమాలను చూసి లక్ష్మీనారాయణ వారి అనుచర వర్గంతో బీజేపీలో చేరారు. ఆయన మరింత అభివృద్ధి పనులకు తన సొంత గ్రామం పోతులనాగేపల్లిలో మార్పు తీసుకురావాలని ఉద్దేశించారని" అన్నారు. అనంతరం తలారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "భవిష్యత్తులో మరింత అభివృద్ధి, మంత్రి సత్య కుమార్ యాదవ్ బలమైన నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి చెందుతుంది కావున బీజేపీలో చేరడం నాకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, అంగజాల రాజు, శ్యామ్ రావు, కృష్ణాపురం జమీర్, సాకే ఓబులేష్, కంచపు నారప్ప, డి . చెర్లోపల్లి నారాయణస్వామి, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, బిజెపి మహిళా కార్యకర్తలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

**ఐసిడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

**మహిళా దినోత్సవాన్ని జరుపుకుందాం**

**మందలపల్లిలో సిడిపిఓ రాజేశ్వరి పిలుపు**

గోరంట్ల,మార్చి 05 ప్రభాత వార్త



సమావేశం లో మాట్లాడుతున్న సిడిపిఓ.

అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా గోరంట్ల మండలం లోని మందలపల్లి లోని హై స్కూల్ నందు ఐసీడీఎస్ సిడిపిఒ రాజేశ్వరి ఆధ్వర్యంలో బాలికలకు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్రపోషిస్తున్నారన్నారు. తల్లిగా,భార్యగా కూతురిగా ,సోదరిగా మాత్రమే కాకుండా అన్ని రంగాలలో నాయకత్వం వహిస్తూ సమాజ అభివృద్ధికి తమదైన ముద్ర వేస్తున్నారు.ఇందులో భాగంగా ప్రభుత్వం ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారమంతా పండుగలా జరపాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు, ఈ సందర్భంగా ఈరోజు ఈ సమావేశం నిర్వహించి కిశోర బాలికలకు బాలికల హక్కులు ,బాల్యవివాహ నిరోధక చట్టం, ఫోక్సో చట్టం గురించి వివరించారు.పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకొవాలని, రోజూ యోగా,వ్యాయామం వంటి వాటిని దినచర్యలో భాగంగా చేసుకొని మానసికంగా,శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశ్వర్త రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నందు బాలికలకు ఇలాంటి సమావేశాలు పెట్టి బాలికలకు మంచి విషయాలు తెలియజేయడం సంతోషంగా వుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి,ఏం ఎల్ హెచ్ పి దుర్గా దేవి,బాలికలు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

రామగిరి, మార్చి 5 ప్రభాతవార్త



మృతి చెందిన రాజప్ప

మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మంగళవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు, పోలేపల్లి గ్రామానికి చెందిన తలారి రాజప్ప తోట వద్దకు వెళ్లి చాతిలో నొప్పి ఉందని ఇంటికి వచ్చాడు. వెంటనే అతనిని ధర్మవరం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వారు తెలిపారు. మంగళవారం సాయంత్రం మృతుడు రాజప్ప తన పొలం వద్దకు వెళ్లగా ఇదే గ్రామానికి చెందిన తన పక్క పొలం యజమాని ఉమాపతితోగట్టుపై ఉన్న చెట్టుకోసం ఒకరికొకరు వాదులాడుకున్నారు. దీంతో ఇంటికి వచ్చి జరిగిన సంఘటనను తన భార్య శ్యామలకు చెప్పి చాతిలో నొప్పి ఒళ్లంతా నొప్పులుగా ఉన్నాయని ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ మృతి చెందడంతో భార్య శ్యామల తన భర్త మృతిపై పోలీసులకు అనుమానాస్పద మృతి కింద ఫిర్యాదు చేసింది. మృతునికి కుమార్తెలు ప్రశాంతి, ప్రసన్న, కుమారుడు రామ్‌చరణ్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వర్క్ ఫ్రం హోం సర్వే

అగళి, మార్చి 5 ప్రభాతవార్త

పి-ఫోర్ సర్వే పూర్తి అయిన అనంతరం మళ్లీ వర్క్ ఫ్రం హోం సర్వేను సచివాలయ సిబ్బంది నిర్వహిస్తోంది. ప్రతి ఇంటికి వ ఎళ్లి పూర్తి సమాచారాన్ని సేకరిస్తోంది. 18 నుంచి 50 ఏళ్ల వయస్సు మ ధ్య గల స్త్రీ పురుషులతోపాటు ఉద్యోగులు, నిరుద్యోగులు, అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, అందరినీ సర్వే చేస్తోంది. 2047 సంవత్సరంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే ధ్యేయంగా ఈ సర్వే జరుగుతోందని తెలుస్తోంది. ఇంటి వద్ద నుంచి పనులు చేయడం, వారం రోజులు ఉద్యోగం చేయడం, మళ్లీ ఇంటికొచ్చి ఉద్యోగం చేయడం, అసలు పని చేయకపోవడం, ఎలాంటి స్కిల్ లేకపోవడం, ఇలా ప్రతి ఒక్కరి వివరాలను వారు సేకరిస్తున్నారు. దీనికి టెక్నాలజీని జోడించడంతోపాటు శిక్షణ నివ్వడం, వారు ఏఏ పనులు చేస్తారో సర్వేలో గుర్తించడం, అందుకు అనుగుణంగా వారికి శిక్షణ ఇస్తారు. బీటెక్, పిహెచ్‌డి, ఎంకాం, బీకాం, బిఎ, ఇంటర్, 10వ తరగతి ఇలా అందరి ద్వారా ఈ సర్వే ద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. అక్షరాస్యులకు అవకాశం ఉంటుంది, నిరక్షరాస్యులకు సైతం అవకాశం ఉంటుందన్నారు. తిరుపతి రాజమండ్రి లాంటి ఐటి హబ్‌లు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. ఆఫీస్‌కు పోయి ఉద్యోగం చేయడం, ఇళ్లల్లో ఉండి ఉద్యోగం చేయడం, క ఒంత కాలం ఇంటి వద్ద పని చేయడం, మరికొంత కాలం ఆఫీస్ వద్ద పని చేయడం, ఇలా అందరి డేటాను సేకరిస్తున్నారు. ముఖ్యంగా ఈ సర్వే పూర్తి అయిన తర్వాత వైఫై సౌకర్యం ఉన్న వారికి ఇంటిలో స్థలం, గదులు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి. అన్న విషయాలను సైతం ఇందులో సేకరిస్తున్నారు. ఏ రంగంలో పని చేయడానికి ఆ సక్తి ఉందో ఆ రంగానికి పంపడానికి ఈ సర్వే ఉపకరిస్తుందని అంటున్నారు. గతంలో పని చేసిన వాలెంటీర్లకు సైతం ఈ సర్వేలో అభిప్రాయాన్ని సేకరించి ఏదో ఒక అవకాశాన్ని కల్పించే దిశగా సర్వే జరుగుతోంది. మల్టీ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి కావున క ంపెనీల నుంచి మెండుగా అవకాశాలు ఉ న్నాయి, అంతేకాకుండా మండలానికొక ట్రైనీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోంది. ఈ సర్వేలను నిర్లక్ష్యం చేయకుండా అందరూ సర్వేకు సహకరించి వారు అడిగిన ప్రశ్నలకు సమాచారం ఇవ్వాలి, ఇలాంటి సర్వేలను కొందరు అవకాశంగా తీసుకుని బ్యాంకు అకౌంట్స్, వేలి ముద్రలు లాంటివి తీసుకునే అవకాశం ఉంది. అలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా, అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.

## ఆప్యాయంగా పలకరిస్తే వాళ్ళ వ్యవహారాలు మంత్రి కీ ఆపాదిస్తారా

**- సిపిఐ రామకృష్ణ నిజాలు తెలుసుకొని సత్య కుమార్ గురించి మాట్లాడాలి - రామకృష్ణ వ్యాఖ్యలను ఖండించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్**

గోరంట్ల మార్చి 05 ప్రభాతవార్త



బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ (ఫైల్ ఫోటో)

ధర్మవరం నియోజకవర్గం వర్గం ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ ఎన్నికల ముందు బీజేపీ లో చేరారు. సత్య కుమార్ యాదవ్ విజయం కోసం పని చేసారు. ఆయన లా పార్టీ లో చేరి మంత్రి విజయానికి కృషి చేసిన వాళ్ళు చాలా మంది ఉన్నారు. ఈ రోజు మంత్రి కారులో , మంత్రి వెంట తిరిగినంత మాత్రాన ఆయన వ్యవహారాలకు మంత్రి కి ఏమీటి సంబంధం అని ప్రశ్నిస్తున్నాము. మంత్రి నియోజక వర్గానికి వస్తే ఆయన తో కలవటానికి , అలాగే వందలాది మంది ఆయన వెంట ఫాలో అవుతూవుంటారు. కొందరు ఆయన వాహనం లో ఎక్కి కూర్చుంటూ వుంటారు ఎవరు వెంట వచ్చినా అందరినీ ఆప్యాయంగా పలకరించి, ఎవరు వెంట వస్తున్నా అందరితో కలిసి వెళ్ళటం ఆయనకు మొదట నుండి అలవాటు అంత మాత్రాన ప్రతి ది ఇలా మంత్రి ని చేర్చి మాట్లాడటం చాలా తప్పు. ఇప్పటికే చాలా మార్లు ఈ విషయం గా జిల్లా బీజేపీ కాని,అలాగే మంత్రి కూడా ఖండించటం జరిగింది. ఆదినారాయణ ది అన్యాయమని తెలితే పార్టీ వైపు నుండి తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం.ఎవరెవరో చేసే పనులన్నింటికి మంత్రికి ఆపాదించడం మంచిది కాదు. ఆదినారాయణది తప్పని తెలిస్తే అధికారులు తీసుకునే ఏ చర్యకు పార్టీ కానీ, మంత్రి గారు కానీ మద్దతు ఇవ్వటం ఉండదు అని తెలుపుతున్నాము. ఇప్పటికైనా ఎవరైనా, ఏపార్టీ వారైనా విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి అని తెలియచేస్తున్నాము. మరొక్కసారి చెబుతున్నాము ఇందులో మంత్రి కానీ పార్టీకు గాని ఎటువంటి సంబంధం లేదు.అది ఆయన వ్యక్తిగత విషయం ఇందులో ఎవరు జోక్యం చేసుకోరు, ఉండదు అని తెలియచేస్తున్నాము. ఇక ఇటువంటి వ్యాఖ్యలు, విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

## అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసిన ఐసీడీఎస్ సిడిపిఓ రాజేశ్వరి

గోరంట్ల,మార్చి 05 ప్రభాతవార్త



సెంటర్ పరిశీలిస్తున్న దృశ్యం.

మండలంలోని మందలపల్లి సెక్టార్ లోని కరావులపల్లి, కరవులపల్లి తాండ, మందల పల్లి లోని అంగన్వాడి సెంటర్ల ను సోమందేపల్లి ఐసీడీఎస్ సిడిపిఓ రాజేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సెంటర్లలో రికార్డులను పరిశీలించారు, గ్రామాల్లో హౌస్ విజిట్స్ లో బాగంగా లబ్దిదారు ల ఇళ్లకు వెళ్లి గర్భవతులు, బాలింతలు ,తల్లులతో ఐసీడీఎస్ సేవలపై మాట్లాడా రు, ఈ సందర్భంగా అంగన్వా డి కార్యకర్తలు గ్రామంలో సక్రమంగా విధులు నిర్వహించాలని ,సకాలంలో లబ్దిదారులకు సరుకులు పంపిణీ చేయాలని ,కేంద్రాల్లో ప్రీస్కూల్ కార్యక్రమాలు బాగా నిర్వహించా లని సూచించారు.ఆమెవెంట ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌ని కలిసిన తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి

తాడిమర్రి మార్చి 5(ప్రభాతవార్త)



మాజీ సీఎం జగన్ ని కలిసిన తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి మదన్ మోహన్ రెడ్డి

వైఎస్ఆర్ సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి తనయుడు తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి మాజీ సీఎం వైఎస్ జగన్ ని మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మనోజ్ కుమార్ రెడ్డి కి తన తండ్రి గురించి అత్యంత సన్నిహితుడు సుపరిచితుడు వైఎస్ఆర్సిపి పార్టీకి వీర విధేయుడు అని కొనియాడారు. అదేవిధంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వీరు వెంట అగ్రహారం మదన్ మోహన్ రెడ్డి చింతకాయల రెడ్డప్ప మాజీ సీఎం జగన్ ని కలిసిన వారిలో ఉన్నారు.

## మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

**- సైబర్ క్రైమ్ పోలీసుల విచారణకు హాజరయ్యేందుకు వెళుతుండగా సంఘీభావం**




హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను కలిసి సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త

హిందూపురం మాజీ పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్‌ను ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పలువురు కలిసి సంఘీభావం తెలిపారు. ఇటీవలి కాలంలో ఒక కేసు విషయమై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు గోరంట్ల మాదవ్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన బుధవారం విచారణకు హాజరు కావడానికి విజయవాడకు బయలుదేరుతుండగా అనంతపురంలోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. మాజీ ఎంపీను కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొడికి గోవిందు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, కమ్మటి రామాంజినేయులు, పాతపేట భీమన్న, ప్యాపిలి కృష్ణ, రమేష్, మూలగిరిపల్లి రామాంజినేయులు, చేజాల మహానంది, జయరాములు, రమేష్ తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా సిద్ధావధూతల రథోత్సవం

**- భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు - ఉత్సవాలకు పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు**



కన్నుల పండువగా జరుగుతున్న సిద్ధావధూతలవారి రథోత్సవం దృశ్యం, ప్రత్యేకాలంకరణలో గురుసిద్దావదూత మూలవిరాట్, ప్రత్యేకాలంకరణలో భగళాముఖి అమ్మవారి మూలవిరాట్, రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధిపతి గురు సిద్దప్పస్వామి

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో వెలసిన సిద్ధావధూతలవారి రథోత్సవం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పాల్గుణ మాసం షష్ఠి బుధవారం సాయంత్రం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం రాత్రి7గంటలకు అంజన దాసువారి చిత్రపటాన్ని లత్తవరం రామదాసు కుమారుడు క్రిష్ణయ్య ఇంటినుండి మఠమునకు ఊరేగింపుగా చేర్చి జెండా ప్రతిష్టాపన నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం నందికోలాటములతో పురంతం ఖడ్గములు చెప్పుకొంటూ గంగపూజ నిర్వహించి గంగాజలాన్ని తీసుకువచ్చి ఆలూరు గురుసిద్ధావధూతల జీవసమాధి నుండి తీర్థమును తెచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బుధవారం తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు స్వామివారి చిత్రపటాన్ని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ బాణాసంచా పేల్చుతూ రథంలో కొలువుదీర్చి ఉత్సవాన్ని నిర్వహించారు. ఆ తరువాత భవిశత్తును తెలిపే కార్ణీకంను గురువులు చెప్పారు. సాయంత్రం రథాన్ని పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ గురుసిద్దప్పస్వామి ఆధ్వర్యంలో గురుసిద్ధావధూతల, భగళాముఖి అమ్మవార్ల ఉత్సవమూర్తులను రదజంలో కొలువుదీర్చి రథాంగ పూజల అనంతరం రథోత్సవాన్ని నిర్వహించారు. రథాన్ని గ్రామంలోని ఊరి బావివద్దగల శివాలయం వరకు లాగి తిరిగి యధాస్థానానికి చేర్చారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి రథంపై పూలు, అరిటిపండ్లు విసిరి భక్తి ప్రవర్తులను చాటుకున్నారు. రాత్రి లంకాదహన కార్యక్రమం కొనసాగింది.

## రైతుల పాదయాత్రపై గ్రామాల్లో విస్తృత ప్రచారం

**-ఆటోలకు బ్యానర్లు, మైకులుకట్టి ప్రచారం చేస్తున్న రైతు సంఘం**

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త



రైతుల పాదయాత్రపై కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న రైతు సంఘం నాయకుల దృశ్యం రైతుల

ఈనెల 7వ తేదీన ఉరవకొండ నుండి ప్రారంభమయ్యే రైతుల పాదయాత్రపై రైతు సంఘం నాయకులు బుధవారం మండల పరిధిలోని లత్తవరం, షేక్షానుపల్లి, కోనాపురం, చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, మోపిడి, ఆమిద్యాల, నింబగల్లు, రేణుమాకులపల్లి, బూదగవి, ఇంద్రావతి, ఉరవకొండలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆటోలకు బ్యానర్లు, మైకులుకట్టి ప్రచారం చేస్తూ రైతులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ మిరప, పత్తి, పప్పుశెనగ, సీడ్ జొన్నలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనగోలు చేయాలని, 2024-25 ఖరీఫ్, రబీ పంట కాలాల్లో జరిగిన పంట నష్టానికి రైతులకు పరిహారం, బీమా అందించాలని, కౌలు రైతులను ఆదుకోవాలని పాదయాత్ర, 10న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నామన్నారు. రైతులు డిమాండ్ల సాధనకు పాదయాత్ర, ధర్నా కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శీనప్ప, మురళీ, వీరాంజినేయులు, రామాంజినేయులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాసమూర్తి జన్మదిన వేడుకలు

గుడిబండ మార్చి 5 ప్రభాతవార్త



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని లాయర్ శివకుమార్ ఇంటి ఆవరణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీనివాస మూర్తి జన్మదిన వేడుకలను తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మద్దనకుంటప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసారని అలాగే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ కార్యకర్తల శ్రేయస్సు కోసం పాటుపడ్డారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు, లాయర్ శివకుమార్, మైనారిటీ నాయకుడు షబ్బీర్, మాజీ ఎంపిటిసి భోజరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరామప్ప, ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నిరంజన్,కొంకల్లు రామాంజనేయులు, జనార్దన్,లోకేష్, గౌస్ పీర్,షాబు,వెంకటరమణ, మంజునాథ్, శ్రీకాంత్, ఉమేష్, రమేష్,చిత్రలింగ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్యాపకుల పోస్టులపై ఇంటర్వ్యూలు

గుత్తి, మార్చి 5, ప్రభాతవార్త



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం.

గుత్తి పట్టణంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతి నా పిజిటి, టిజిటి, అధ్యాపకుల పోస్టుల భర్తీకై మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించారు.. గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.. వారి విద్యా అర్హత వివరాలను పరిశీలించారు... సెలెక్ట్ అయిన వారికి త్వరలో సమాచారం అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్కి సాబ్ పాల్గొన్నారు.

## తూకాలలో తేడాలు లేకుండా సరఫరా చేయాలి. ఆర్డీవో శ్రీనివాసులు

గుత్తి, మార్చి 5, ప్రభాతవార్త



ఆర్డీవో పరిశీలించిన దృశ్యాలు

గుత్తి పట్టణంలోని స్టోర్ డీలర్లు, ఏం డి యు లు నిత్యవసర వస్తువులను తూకాలలో తేడా లేకుండా పంపిణీ చేయాలని గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు ఆదేశించారు.. బుధవారం ఆయన పట్టణంలోని పలు స్టోర్లను తనిఖీ చేశారు.. సందర్భంగా నిలువలను పరిశీలించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాహసిల్దార్ ఓబులేసు, సిఎస్డిటి నారాయణ పాల్గొన్నారు.



## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో కాపు భారతి

బొమ్మనహాల్, మార్చి 5 ప్రభాత వార్త

పాణ్యం నియోజకవర్గంలో శ్రీ కొత్తూరు గ్రామంలో వెలిసిన సుప్రసిద్ధ, శ్రీ వల్లి మరియు శ్రీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో పంచామృతాభిషేకంతో పాటు పూజలు నిర్వహించి అనంతరం శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు పూజలు నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కాపు భారతి రెడ్డి మరియు డాక్టర్ స్రవంతిరెడ్డి.

## విద్యార్థులను కొట్టడం చేయకూడదు.... ఎంఈఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ నాగమణి.

రాయదుర్గం రూరల్, మార్చి 05 ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు విద్యార్థులు బెత్తం చేతపట్టుకొని విద్యార్థులను కొట్ట డం, మనస్సు నొ చ్చుకొనే ప్రవర్తిం చడం చేయకూడ దని ఎంఈఓ నాగ మణి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సీఐ జయనాయక్, ఎస్సై బాలరాజు, ఎంఈఓ 2 వెంకటరమేష్‌లతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదానోపాదాయులక, అధ్యాపకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇటీవల విద్యార్థులకు సూక్ష్మంగా తయారు అవుతున్నారని, కొంత మంది ఉపాధ్యాయులు కోపం ప్రదర్శించి విద్యార్థులను కొట్టడం లాంటివి చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఉపాధ్యాయులు నడుచుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించి ఇబ్బందుల పాలు కావద్దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచిత కంటి శిబిరం

కనేకల్లు మార్చి 05 ప్రభాతవార్త

కనేకల్లు లైన్స్ క్లబ్ ఆరి సహకారంతో బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు ఈనెల ఏడవ తారీఖున శుక్రవారం కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కనేకల్ లైన్స్ క్లబ్ నిర్వాహకులు మరియప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా వేలూరి మరియప్ప మాట్లాడుతూ బెంగళూరు శంకర్ ఆసుపత్రి వారిచే ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్నామన్నారు కనేకల్లు శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణమండపం నందు ఈనెల 7వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 1గంట వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు పిల్లలు పెద్దలు వృద్ధులకు అందరికీ కంటి సంబంధిత సమస్యలపై కంటి వైద్య నిపులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఉచితంగా బస్సులో తీసుకుపోయి ఆపరేషన్ చేయించి బెంగళూరులో తిరిగి కనేకల్ కు చేర్చుతామని అన్నారు . కంటి ఆపరేషన్ కు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ రెండు పాస్ ఫొటోస్ ఫోన్ నెంబరు తప్పక తీసుకురావాలని లైన్స్ క్లబ్ నిర్వాహకులు వేలూరి మరియప్ప తెలియజేశారు

## వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోండి

**-పి.కౌకుంట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ**

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ

ఎండ తీవ్రత అధికంగా ఉంటోందని వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ అన్నారు. పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యాధికారులు డాక్టర్ అనికేత్, డాక్టర్ లక్ష్మి చందన పర్యవేక్షణలో మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో బుధవారం వడదెబ్బపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యు.వెంకటరమణ మాట్లాడుతూ ఎండలో ఎక్కువగా తిరగడంవల్ల, నీరు తక్కువగా తీసుకోవడంవల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి శరీరంలో నీటిశాతం తగ్గిపోయి వడదెబ్బ బారిన పడాల్సి వసు ్తందన్నారు. వడదెబ్బకు గురైనవారు సకాలంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాలు సైతం కోల్పోయే పరిస్థితులు ఉంటాయన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భవతులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎండలో తిరగవద్దని సూచించారు. ప్రతి గ్రామంలోనూ ఆరోగ్య ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంరదాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉచితంగా అందిస్తారని వడదెబ్బ బారిన పడినట్లు అనిపించినా, అలసటగా ఉన్నా ద్రావణాన్ని తయారు చేసుకొని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ పవన్‌కళ్యాణ్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశ కార్యకర్తలు అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ను పరిశీలించిన కమీషనర్



భోజన నాణ్యతను పరిశీలిస్తున్న కమీషనర్

తాడిపత్రిటౌన్,మార్చి 5 ప్రభాతవార్త

పట్టణంలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహం సమీపంలో వున్న అన్న క్యాంటీన్‌ను బుధవారం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చేవారికి నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.

## శ్రీగంగభావాని దేవస్థానంలో బహిరంగవేలం



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్,మార్చి 5 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం గంగదేవిపల్లి గ్రామంలో వెలసిన శ్రీగంగభావాని దేవస్థానంలో బుధవారం వేలంపాట నిర్వహించారు.టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయించుకొను హక్కును 4.60 లక్షలకు కంబగిరి అనే వ్యక్తి దక్కించుకున్నారు. హోటల్, అంగడి నిర్వహించుకొను హక్కును పి. లక్ష్మీ నరసమ్మ 1.95 లక్షలకు, వసతి గదులు సత్రములు సప్లయర్ సామాన్లు బాడుగకు ఇచ్చుకొను హక్కును శంకర్ నారాయణ 4.72 లక్షలకు వేలం పాట దక్కించుకున్నారు. తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు పాటను పాడుకొనుటకు పాటదారులు ఎవరూ ముందుకు రానందున ఈ పాటను వాయిదా వేయడం జరిగినది .

ఈ వేలములో పర్యవేక్షణ అధికారిక అశ్వత్తం పప్పూరు ఈవో శ్రీ ఎంవి సుబ్రహ్మణ్యం,ఆలయ ఈవో రామాంజనేయులు గ్రామ పెద్దలు జయరామరెడ్డి, భాస్కర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి తదితరులు మరియు పాటదారులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీపై సమావేశం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, మార్చ్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై 17వ విడత సామాజిక తనిఖీపై ఎంపీడీఓ అలివేళమ్మ, ఎస్.ఆర్.పి.లక్ష్మీ నారాయణలు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక తనిఖీ నిర్వహించే ముందు డి.ఆర్.పిలు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి పనులు పరిశీలించాలన్నారు.మండలవ్యాప్తంగా 2023 ఏప్రిల్ 1వతేదీ నుండి 2024 మార్చి 31వరకు మొత్తం 11కోట్ల22లక్షల రూపాయల పనులు నిర్వహించడం జరిగిందని,ఆపనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించి, వారి దృష్టికి వచ్చిన అంశాలను గ్రామసభలో చర్చించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపిడి చెన్నకేశవులు, ఏపీఓ నరేంద్ర, ఈసీ. విజయ్,టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్సులు, డీఆర్పీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుపై అవగాహన కల్పించండి - డి ఆర్ డి ఏ పి డి నరసయ్య

పుట్టపర్తి , మార్చి 5 ప్రభాతవార్త

డ్వాక్రా సంఘాల మహిళలకు పొదుపుపై అవగాహన కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్డిఏపిడి నరసయ్య పేర్కొన్నారు. పుట్టపర్తి సాయి అరామం నందు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కెవన్ నర్సయ్య ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్లకు మరియు డిఆర్డిఏ సెర్ప్ సిబ్బందికి ఒక్కరోజు ఓరేంటేషన్ మరియు రివ్యూ సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు. చిన్న సంఘాల పొదుపులు బ్యాంకులందు ఉన్నటువంటి వాటిని మినిమం బాలన్స్ అకౌంట్ నందు ఉంచుకొని మిగిలిన మొత్తం విత్ డ్రా చేయడానికి బ్యాంకు మేనేజర్లు అనుమతించాలని తెలియజేయడమైనది. అందరూ బ్యాంకు మేనేజర్లు మండల సమైక్య సమావేశాలకు వెళ్లి మండల సమైక్య సమావేశంలో బ్యాంకు రుణాలు డిపాజిట్ లు మరియు పొదుపుల గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని తెలియజేసినారు. 202425 సంవత్సరానికి డిసెంబర్ నెల ఆఖరి నాటికి 9162 మహిళా సంఘాలకు గాను 850 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు మంజూరు చేయడం జరిగినది. సెర్ప్ సిబ్బందికి మరియు బ్యాంకు మేనేజర్లకు మధ్య అన్ని అంశాల్లో బాగా చర్చ జరిగినది.తీబ్యాంకు మేనేజర్లు డిజిటల్ ఎం. సి. పి లేకుండా ఏ సంఘానికి రుణాలు మంజూరు చేయకూడదని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ.వి.రవన్ కుమార్, బ్యాంకు కోఆర్డినేటర్లు ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్, నాగరాజు, డిపిఎంలు రామిరెడ్డి , రామ్మోహన్, సత్యనారాయణ, బ్యాంకు లింకేజ్ యాంకర్ పర్సన్ డి రాజశేఖర్ మరియు అందరు ఏసీలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణంకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీడీవో,టిడిపి నాయకులు

కనగానపల్లి మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని బాలేపాళ్యం, నెమలి వరం రహదారికి తారురోడ్డు నిర్మాణం కొరకు అధికారులు, టిడిపి నాయకులు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల మధ్య కొన్ని సంవత్సరాల నుండి తారు రోడ్డు నిర్మాణం కు నోచుకోలేదని స్థానిక నాయకులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కు విషయం తెలపడంతో వెంటనే ఈ తారు రోడ్డు నిర్మాణం కు రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, మాజీ జెడ్పిటిసి బిల్లే ఈశ్వరయ్య, క్లస్టర్ ఇంచార్జ్ లు రాజాకృష్ణ, బిల్లే దామోదర్, బాలేపాల్యం గొల్ల సంజీవు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడా సుబ్బిరెడ్డి సేవలు మరువలేనివి

- స్తూపం ఆవిష్కరణలో సిపిఎం నేతలు



స్తూపం వద్ద జోహార్లు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

కదిరి, మార్చి 5 ప్రభాతవార్త

సిపిఎం పార్టీలో, రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా రైతుల పక్షాన బడా సుబ్బిరెడ్డి అందించిన సేవలు మరువలేనివని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాంభూపాల్‌లు పేపర్కొన్నారు. ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేస్తూ అనారోగ్యంతో మరణించిన బడా సుబ్బిరెడ్డి స్మారఖ స్తూపావిష్కరణ సభ బుధవారం కదిరి రూరల్ మ ండలంలోని సుబ్బిరెడ్డి స్వగ్రామమైన వరిగిరెడ్డిపల్లిలో నిర్వహించారు. మొదట సుబ్బిరెడ్డి స్మారక స్తూపాన్ని నాయకులు ఆవిష్కరణ చేసి నివాళులు అర్పించి అనంతరం సభ నిర్వహించారు. సభకు ప్రధాన వక్తలుగా ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సబ్యులు రాంభూపాల్, సీపీఎం సీనియర్ నాయకులు ఓబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మ ఆట్లాడుతూ.. సుబ్బిరెడ్డి గత 30 సంవత్సరాల నుంచి కదిరి ప్రాంతంలో రైతు, ప్రజా ఉద్యమాలలో చురుకుగా పని చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కీలకంగా పనిచేశారన్నారు. కదిరి నియోజకవర్గంలోని ఎన్‌పికుంట దగ్గర సోలార్ ప్రాజెక్టు కోసం రైతుల నుంచి భూసేకరణ చేసినప్పుడు పరిహారం, పునరావాసం కోసం పార్టీ నిర్వహించిన పోరాటంలో సుబ్బిరెడ్డి ముందుండి పనిచేశారని వారు గుర్తు చేశారు. ప్రజల కోసం పని చేసిన వారు మరణాంతరం కూడా జీవిస్తూనే ఉంటారన్నారు. పుట్టడం, మరణించడం, సహజమైనా ప్రజల కోసం పని చేసి మరణించడం అమరత్వం అన్నారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం అమరుల త్యాగాలను ప్రజలు స్మరించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నరసింహులు, అన్నదాత రామిరెడ్డి, రామకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, లక్ష్మినారాయణ,జిఎల్ నరసింహులు, రైతు సంఘం నాయకులు ఐద్వా మహిళా సంఘం నాయకులు, సిఐటియు నాయకులు జగన్‌మోహన్, సాంబశివ, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్, ముస్తక్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యం కల్పించిన సర్పంచు

బెలుగుప్ప, మార్చి 5 ప్రభాతవార్త



ట్యాంకర్‌తో నీటిని అందిస్తున్న సర్పంచు

బెలుగుప్ప మండల పరిధిలో నక్కలపల్లి గ్రామంలో బుధవారం రోజు ఆ గ్రామానికి తాగునీటి సౌకర్యం రెండు ట్యాంకర్లతో ఇంటింటికీ వెళ్లి సర్పంచు రామిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ.. 20 రోజుల నుంచి మా గ్రామానికి శ్రీరామిరెడ్డి ప్రాజెక్టు నీరు రాకపోవడం వల్ల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడటం వల్ల అది చూసి వెంటనే ఇంటింటికీ వెళ్లి తాగునీటి ట్యాంకర్లను బిందెలద్వారా అందించినట్లు తెలిపారు. అనంతరం తాగునీటి పంపిణీ చేయడం వల్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 34 లక్షల జడ్పీ నిధులు మంజూరు

అగళి, మార్చి 5 ప్రభాతవార్త

అగళి మండలానికి జిల్లా పరిషత్ కింద దాదాపు 34 లక్షల 40వేలు నిధులు మంజూరు అయినట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ నిధులతో వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు లాంటి వాటికి కేటాయించినట్లు తెలిపారు.త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఈ నిధులను పేద కాలనీల అభివృద్ధి కోసం వినియోగిస్తున్నట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు.

## గ్రేట్ వే లో గ్రేట్ గా.... లెజర్ మిషన్స్ గ్రాండ్ లాంచింగ్..!!

-గ్రాండ్ స్టే లో మాగలూరి వెంకటేశ్వర్ రావు 56 వ జన్మదినం సందర్బంగా విఆర్ గ్రూప్ సంభరాలు -ఘనంగా విఆర్ఎమ్ గ్రూప్స్ 22వ వార్షికోత్సవ వేడుకలు -అధునాతన టెక్నాలజీతో కుబేరా హిల్స్ లో లేజర్ వెల్డింగ్,ప్రెస్ బ్రేక్ సిఎన్ సి మిషన్ల ప్రారంభోత్సవం -ముఖ్య అతిథులుగా గ్లోవీస్ ఇండియా అనంతపురం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇన్ బి కిమ్ ప్రారంభోత్సవం

గోరంట్ల,మార్చి 05 ప్రభాత వార్త



రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న దృశ్యం.

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గం లోని గోరంట్ల మండలం లోని పాలసముద్రం క్రాస్ లోని కుబేర హిల్స్ నందు గ్రేట్ వే,విఆర్ ఏం గ్రూపు అధినేత మాగులూరి వెంకటేశ్వర రావు ఆధ్వర్యం లో కీయా అనుబంధ పరిశ్రమ పరికరాలను అధునాతన సాంకేతిక మిషన్ల ద్వారా నిర్వహించేందుకు...ఎక్సిటిక్ ఇన్నోవేషన్ ఇంజినీరింగ్ కంపెనీ నందు అధునాతన టెక్నాలజీతో లేజర్ వెల్డింగ్,ప్రెస్ బ్రేక్ సిఎన్ సి మిషన్ల ప్రారంభోత్సవం ను ముఖ్య అతిథులుగా గ్లోవీస్ ఇండియా అనంతపురం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇన్ బి కిమ్ ప్రారంభోత్సవం ను చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభోత్సవం చేశారు, ఈ అధునాతన సాంకేతిక మిషన్ల ద్వారా మరింత సులువుగా పరికరాలను ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు,విఆర్ ఏం గ్రూపు అధినేత మాగులూరి వెంకటేశ్వర రావు జన్మదినం సందర్భంగా 22 వ వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు, మాగలూరి బర్త్ డే వేడుకలు ఆదరహో.... అలాగే గ్రాండ్ స్టేలో ఘనంగా 56 జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ స్టే లో అంగరంగ వైభవంగా ప్రముఖుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు.అలాగే మాగులూరి పాలసముద్రం ప్రాంతంలో భారీ ఎత్తున నిర్మించిన కంపెనీలను, ఉపాధి అవకాశాలను కొనియాడారు,ఈ కార్యక్రమంలో వారితోపాటు శ్యాము ప్యాకింగ్ చైర్మన్, హాన్కు చైర్మన్, పింజిన్ ప్యాకింగ్ చైర్మన్, ఫీయోల్ స్టోర్స్ చైర్మన్, గ్లోబిస్ స్టాపు, వి ఆర్ ఎం స్టాప్,తో గంపల రమణా రెడ్డి,చెన్న కేశవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నరసింహులు, తో పాటు పెద ఎత్తున పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో చైర్మన్.

## సిజి ప్రాజెక్ట్ మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు వాయలపాటి నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న మత్స్యకారుల నెంబర్లు అధికారులు

తనకల్లు, మార్చి 05 ప్రభాతవార్త:

కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం ముండ్ల వారి పల్లి పంచాయితీ సిజి ప్రాజెక్ట్ మత్స్య శాఖ సొసైటీ సంఘ సభ్యులందరూ కలిసి నాగరాజును ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మత్స్యకారుల శాఖ సొసైటీ సంఘం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ సభ్యులందరికీ న్యాయం చేస్తానని నా కర్తవ్యాన్ని నేను కాపాడుకుంటానని అదేవిధంగా మన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నామీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఈ పదవి కాలం ఎటువంటి లోటుబాటులు లేకుండా సంఘాన్ని నడుపుతానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కి మరియు మత్స్యశాఖ సంఘ సభ్యులకు ముండ్ల వారి పల్లి తెలుగుదేశం కార్యకర్త మాజీ మండల కన్వీనర్ వేగం శంకర్ నాయుడు, ఆనంద్ రెడ్డికి తెలుగుదేశం కార్యకర్తలకు, నాయకులకు నా యొక్క ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడిఓ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శంకర్, ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్, కళ్లి పల్లి కిష్టప్ప, సీతారాం నాయక్, వెంకటరమప్ప, ఎన్జీవో రమణ నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టెట్కో గృహాలను పూర్తి చేసి లబ్దిదారులకు వెంటనే ఇవ్వాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాంభూపాల్



టెట్కో గృహాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

కదిరి, మార్చి 5 ప్రభాతవార్త

అసంపూర్తిగా ఆగిపోయిన టెట్కో ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాంభూపాల్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఆగిపోయిన కదిరి-హిందూపురం గట్ల సమీపంలోని టెట్కో ఇళ్ల నిర్మాణాలను బుధవారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టెట్కో ఇళ్ల పథకాన్ని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిందని, గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో పేదలకు ఇళ్ల కేటాయిస్తామని టెట్కో ఇళ్ల నిర్మాణాలను ఆపివేసిందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 మాసాలు పూర్తి అవుతున్నా టెట్కో ఇళ్ల నిర్వానాలను పూర్తి చేయలేదన్నారు. వెంటనే పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేల కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన టెట్కో గృహాలలో కంప చెట్లు పేరుకుపోయి అడవిని తలపిస్తోందన్నారు. ఇళ్ల అప్పగించకుండానే ఇంటిమీద అప్పులు చెల్లించాలని బ్యాంకులు, లబ్దిదారుల వెంట పడుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో టెట్కో ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉ న్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం టెట్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని లేని పక్షంలో లబ్దిదారులతో కలిసి ఇళ్లను స్వాధీనం చేసుకునే కార్యక్రమానికి పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, లక్ష్మినారాయణ, జిఎల్ నరసింహులు, నాయకులు జగన్, ముస్తక్, బాబ్‌జాన్, రామ్మోహన్, బాబా, నరసింహప్ప, ఉదయ్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాలికల గురుకులంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు

పట్టణంలోని శివ రామిరెడ్డి కాలనీలోగల డా.బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో అపరిశుభ్రత తాండ విస్తోందని జిల్లా అధికారులైనా వెంటనే స్పందించి పారిశుద ్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు, మండల అధ్యక్ష కార్యదర్శు లు నందు, హరున్ రషీద్ బుధవారం డిమాండ్ చేశారు. పాఠశాలలో వేలాది మంది విద్యార్థులు చదువుకొంటుండగా గురుకులం ఇరుప్రక్కల, వెనుకవైపున విపరీతంగా ముళ్ల చెట్లు పెరిగిపోయాయని, మురుగునీటి కాలువలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెలువడుతోందని, దోమల వ్యాప్తితో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురుకులంలో ఇంత అధ్వా న్న పరిస్థితులు ఉంటే ప్రిన్సిపాల్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. జిల్లా అధికారులు వెంటనే గురుకులాన్ని సందర్శించి బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకొని పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, వంశీ, అశోక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బీటిపి గోవింద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సీపి వర్గీయులు

గుమ్మగట్ట, మార్చి 05 ప్రభాతవార్త:



బిటిపి గోవిందు శుభాకాంక్షలు తెలిపిన మండల కన్వీనర్ లక్ష్మీకాంత్ రెడ్డి

ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య దర్శి బిటిపి గోవిందుకు వుధ వారం వైఎస్ఆర్సీపీ నాయకులు అభి మానులు కార్య కర్తలు జన్మదిన శుభా సందర్భంగా కేకు కట్ చేసి శాలువాతో సత్క రించి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. స్థానిక మండల పరిధిలోని బిటిపి గ్రామంలో వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు స్వగృహంలో కేక్ కట్ చేసి ప్రేమవిందు ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## పొలం పిలుస్తోందిలో భాగంగా మరికొమ్మదిన్ని



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, మార్చి 5 ప్రభాతవార్త

గౌకనపల్లి గ్రామంలో సాగు చేసే పుచ్చకాయ, కర్బూజా, టమోటా, మామిడి పంటలను మండల ఉద్యాన అధికారి ఎస్.ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పి.రమణారెడ్డి కెపి.అంజనప్పనాయుడు సాగు చేసిన పుచ్చకాయ పొలాన్ని పరిశీలించిన మీదట పంటలకు తగు మోతాదులో ఎవరులు, నీటి వసతిని కల్పించాలని చెప్పడం జరిగింది. అదే విధంగా సూక్ష్మపోషకాలు లోపాన్ని నివారించడానికి ఫార్ములా-4, 5 రగామాలు, బోరా 2 గ్రాములు/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెనని చెప్పారు. పంట వేయకమునపే పశువుల ఎరువు జీలుగా, జనుము, పిల్లి పెసర, లాంటి పచ్చ రొట్టె ఎరువులు వేసి కలియదన్ని పంట పెట్టడం వలన తక్కువ ఖర్చుతో కూడిన నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని తెలిపారు. అలాగే ట్రైకోడెర్మావిరిడి, సుడోమోనాస్, పిఎస్‌బి, పేవడ ఎరువుతోపాటు వేసుకోవడం వలన భూమిలోని శిలీంధ్ర నిర్మూలనకు తోడ్పడుతుందని తెలిపారు. ఏ పంట అయినా పూత, పిందె దశలో ఉన్నప్పుడు యూరియా, పొటాష్ ఎ రువులు వాడాలని తెలిపారు. అలాగే డ్రిప్‌లో వదిలే ఎరువులు ఎకరాకు పంటదశబట్టి 0.5 కిలోల నుండి పంట కోత వచ్చే సమయానికి 4 కిలోల వరకు డ్రిప్ ఎరువులు వాడవచ్చు, అలాగే వేస్ట్ డీకంపోజర్ ప్రాముఖ్యతను వివరిస్తూ 200 లీటర్ నీటికి రెండు కిలోల బెల్లం, వేస్ట్ డీకంపోజ్ కలిపి నీడలో పెట్టి ఒక వారంపాటు ఉదయం సాయంత్రం కలియ తిప్పడంతో 200 లీటర్ల ద్రావణం తయారవుతుంది. ఈ ద్రావణాన్ని ఏ పంటకైనా డ్రిప్‌లో కానీ, 10-20 మిల్లీలీటర్లు/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవచ్చు. ప్రస్తుతం పుచ్చకాయ తోటలో వైరస్ తెలుగు ఉన్నందువలన థాయోమిథాక్సిన్ 0.3 మిల్లీ లీటర్ / లీడర్ నీటిలో లేదా ఫిప్రోనిల్ 2 మిల్లీలీటరు/లీడర్ నీటికి లేదా అసిపేట్ 1.5 గ్రాములు/ లీడర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవచ్చు అలాగే పండు ఈగ కొరకు ఎర్రబుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కోత అనంతరం మల్చింగ్ పేపర్ యొక్క అవశేషాలను పొలంలో లేకుండా జాగ్రత్తగా తీసివేయాలి అని సూచించారు. ప్రస్తుం మామిడి తోటలో ఇంకాను నీటిని, ఎరువుల యాజమాన్యాలను సక్రమంగా వినియోగించాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం పోతే పిందే ఉన్న దశను బట్టి ఫార్ములా-4 5 గ్రాములు/నీటికి, బోరాన్ 2 గ్రాములు/నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతు విశిష్ట సంఖ్య నమోదు త్వరితగతిన చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు కేంద్ర సిబ్బంది ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

## కందులు కొనుగోలు చేయాలి



ఏఓ కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

పుట్లూరు.మార్చి 5 ప్రభాతవార్త

ప్రభుత్వ మద్దతు ధరతో కందులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి కాత్యాయనిని మండల రైతులు కోరారు.సొసైటీ కార్యాలయంలో గత వారంవరోజుల క్రితం కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,కొంతమంది రైతులకు చెందిన కందులు నాణ్యతగా వున్నా నాణ్యతగా లేవని వాటిని సొసైటీ అధికారులు కొనుగోలు చేయలేదని పిర్యాదు చేశారు.ఈవిషయమై అధికారులతో ఏవో కాత్యాయని మాట్లాడారు.ఈకార్యక్రమంలో సీపీఐ పెద్దయ్య,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్న ధర్మవరం పోలీసులు...!

ధర్మవరం, మార్చి 5 ప్రభాతవార్త



పోలీసులు పట్టుకున్న స్టోర్ బియ్యం బొలెరో వాహనం

కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బ్నియ్య పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ధర్మవరం వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం వన్ టౌన్ పోలీసులు పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురం సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ధర్మవరం పట్టణంలో నుండి బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 26 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి వాహనాన్ని తనిఖీ నిర్వహించి వాహనంతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు ధర్మవరం ఒకటో పట్టణ సిఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. గత కొంతకాలంగా ధర్మవరం పట్టణం నుండి పెద్ద మొత్తంలో స్టోర్ బియ్యం రవాణా జరుగుతున్నట్టు పోలీసులు గుర్తించడం జరిగిందని రాబడిన సమాచారం మేరకే వాహనాలు తనిఖీ నిర్వహించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రత్యేకంగా అక్రమ రవాణాపై ప్రత్యేకనిఘా ఉంచినట్టు సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

కనగానపల్లి మార్చి 5 ప్రభాతవార్త



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు.

బుధవారం మండలంలోని వేపకుంట హైస్కూల్ విద్యార్థులు నలుగురు మద్దెల చెరువు స్కూల్ నలుగురు విద్యార్థులు తగరకుంట హైస్కూల్ విద్యార్థులు 8 మంది ముత్తవకుంట్ల హైస్కూల్ విద్యార్థులు ఇద్దరు కంటి చూపు సమస్యలు ఉండడంతో పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ ఎం శ్రీనివాసులు విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత కంటి అద్దాలను విద్యార్థిని విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆహారం తీసుకోవాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, సిహెచ్ఒలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

